

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 5 సెప్టంబర్ 2024


# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

: ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

- ఊపిరి ఉన్నంతవరకు సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తా
- ఓర్వలేక అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు..
- 150 కోట్ల వెటర్నరీ కాలేజీని గద్దలా ముఖ్యమంత్రి కొడంగల్‌కు తన్నుకు పోయాడు.
- తీసుక పోయిన వెటర్నరీ కళాశాలను సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు తీసుకరావాలి.
- అసెంబ్లీలో కొట్లాడి అభివృద్ధిని కొనసాగిస్థా.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన ఆగం చేస్తుందని ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ప్రభుత్వం పై విరుచుక పడ్డారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున 190 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.సీఎం రేవంత్ కు వ్యంగ్యం తప్ప... పరిపాలన వ్యవహారం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షాల మీద దాడులు, కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. హామీలు అమలు లేదు... పరిపాలన పై పట్టి లేదన్నట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అపదలో పార్టీ పక్షాన అదుకునేందుకు పొతే ఎమ్మెల్యే ల పై కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడ్డటం సిగ్గుచేటన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారనీ ,పాలు నీళు ప్రజలే తెలుస్తారన్నారు.రైతు రుణ మాఫీ సగం చేసి చేతి ముడుచుకున్నారని అన్నారు.వాన కాలం ఐపోతుంది రైతు బంధు లేదన్నారు.అవ్వా తాత లకు, వికలాంగుల కు పెన్షన్ ఇవ్వక అగం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ప్రజలు కష్టాల్లో, ఆపదల్లో ప్రైవేట్ హాస్పిటల్లో ఖరీదైన వైద్యం పొందితే కొంత మొత్తాన్ని ఉడతాభక్తిగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసేవాళ్లమని తెలిపారు.ఇందుకు తమ వంతు కృషి చేసిన స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, కేసీఆర్ నాయకత్వంలో సిద్దిపేటను తెలంగాణాలోనే బెస్ట్ నియోజకవర్గంగా మీ అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదనీ దుయ్యబట్టారు.కేసీఆర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా సిద్దిపేట తీర్చిదిద్దుకున్నామన్నారు.

10ఏళ్లలో సిద్దిపేట రూపురేఖలు మార్చుకున్నామన్నారు. సిద్దిపేటలో అనేక విద్యాలయాలు తెచ్చుకున్నామని, సిద్దిపేటకు మెడికల్ కాలేజ్, మహిళా డిగ్రీ కళాశాల, వెటర్నరీ కాలేజీలను తెచ్చుకున్నామన్నారు.

విద్యార్థులకు అన్ని రకాల చదువులు అందాలనే ఉద్దేశంతో అనేక విద్యాలయాలు తేవడం జరిగిందన్నారు. ఇందులో సగం నిర్మాణం పూర్తయిన వెటర్నరీ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందనీ మండి పడ్డారు.

కొడంగల్‌కు అవసరమైతే కొత్త కాలేజీని నిర్మించుకోవాలి గాని సిద్దిపేటకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. 150 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న వెటర్నరీ కాలేజీని గద్దలా తన్నుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజలు గమనించాలని కోరుతున్నాననీ అన్నారు.

# తెలంగాణ...
## భూ పోరాటాల చరిత్ర

- అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి.
- దిశగా ప్రయత్నం చేయాలి.
- అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి చేయాలి.
- అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది.
- వ్యవసాయం లాభసాటి చెయ్యాలి.




వివరాలు 4లో


# ప్రభుత్వ పరంగా అన్ని రకాల అదుకుంటా

**జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో అధిక వర్షాల వలన ముంపుకు గురై రైతు వేదికలో తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్న 23 కుటుంబాల బాధితులను బుధవారం రోజున జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి , సిపి అనురాధ కలిసి ప్రభుత్వ పరంగా అన్ని విదాల ఆదుకుంటామని అన్నారు. భాదితులకు శాశ్విత గృహాలు నిర్మించేందుకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఆర్జీలను పరిశీలిస్తామని చెప్పారు .వైద్యాధికారులను పంపి అందరికీ వైద్య పరీక్షలు చేపిస్తామని పేర్కొన్నారు.ఆహారం ఇతర అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేయాలని బాధితుల పూర్తి వివరాలతో త్వరగా పూర్తి నివేదిక మరియు ప్రతిపాదనలు పంపాలని నంగునూరు తహసీల్దార్ సరిత ను ఆదేశించారు. చెరువు బ్యాక్ వాటర్ తో ఇండ్లు ఎఫెక్ట్ అవుతున్నాయనీ, చెరువులో వాటర్ తగ్గించే ఏర్పాటులను పరిశీలించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

# బొల్లారంలో కలెక్టర్...
# సుడిగాలి పర్యటన

## చెరువులు కుంటల పరిరక్షణకు చర్యలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేస్తూ అధికారులను వైద్య సేవలపై ఆరా తీశారు.రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై డాక్టర్ నిర్మలారెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వసతి గృహ అభివృద్ధికి అధికారులు పారిశ్రామికవేత్తలు వెంటనే సి ఎస్ ఆర్ నిధులతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా చెరువుల కుంటల పరిరక్షణ చర్యల్లో భాగంగా మాధవానికుంటను పరిశీలించి తక్షణమే అన్ని చెరువులకు ఫినిషింగ్ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలోనే పరిశీలించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో సిఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్కు చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి వివరించారు. కె.బి.ఆర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ జ్వర సర్వే పై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో గాయత్రీ దేవి, తాసిల్దార్ బిక్షపతి, కమిషనర్ మంగతాయారు, ఇరిగేషన్ అధికారులు రామస్వామి, దిలీప్, మధుసూదన్ రెడ్డి, ఆర్వో నర్సింలు, ఎస్సై దశరథ్ , టౌన్ ప్లానింగ్ అధికారి పవన్, మున్సిపల్ సిబ్బంది పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల అధ్యక్షుడు ఆనంద్ రావ్ , మెంబర్ సెక్రటరీ రాయుడు ,తదితరులు పాల్గొన్నారు.







# మౌలాలిలో తెలుగు,ఉర్దూ మీడియం విద్యార్థులకు వేర్వేరు పాఠశాల భవనాలను నిర్మించాలి

## ఎంపీ , కలెక్టర్ లకు కార్పొరేటర్ సునీత యాదవ్ వినతి



మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలిలోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు,ఉర్దూ,ఇంగ్లీషు మీడియం విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి వారికి, వేర్వేరుగా పాఠశాల భవనాలను నిర్మించాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. బుధవారం ఆమె, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, జిల్లా కలెక్టర్ లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మౌలాలిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియం అన్ని కలిపి ఒకే భవనంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా ఒకే తరగతి గదిలో రెండు, మూడు క్లాసులు నిర్వహించడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. అలాగే ఓల్డ్ సఫిల్ గూడలో ఉన్న ప్రాథమిక పాఠశాల కేవలం 250 గజాలలో మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉందని, బస్సులు, ఇతర వాహనాలు తిరుగుతుండటంతో ఎప్పుడైనా ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు బయట కు వెళ్ళినప్పుడు ఏమరపాటుగా ఉంటే, రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పాఠశాలకు కూడా, మౌలాలిలో ఉన్న ప్రభుత్వ (లేదా) వక్ఫ్ స్థలాలలో నూతన భవనం కట్టించి, విద్యార్థులను అక్కడకు షిఫ్ట్ చేయాలని కార్పొరేటర్ కోరారు. దీనికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి, ఈ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తెలిపారు.

# ప్రతి ఒక్కరు మట్టి గణపతులని పూజించాలి

## -తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ అధ్యక్షులు కే.అమ్మిరాజు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలని తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ అధ్యక్షులు కే.అమ్మిరాజు, ప్రధాన కార్యదర్శి కె.సతీష్ కుమార్ , కోశాధికారి జి.హరినాథ్(ప్రియమణి) పేర్కొన్నారు. వాసవి యువజన సేవ సంఘం ప్రతినిధి, యూనియన్ సభ్యులు పుట్టా రామకృష్ణ(667) ఆద్వర్యం లో యూనియన్ కార్యాలయం లో మట్టిగణపతులను అందజేశారు. ఈ సందర్భంగా అమ్మిరాజు మాట్లాడుతూ భగవంతుని పట్ల ప్రేమ, ఆరాధన తో పాటు పర్యావరణ పరిరక్షణ చాలా అవసరం అని యూనియన్ సభ్యులు సేవ కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయం లో ఉన్న సభ్యులందరికీ మట్టి వినాయకులని అందజేశారు. ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు నవీన్, యూనియన్ ప్రతినిధులు, సభ్యులు కుంపట్ల రాంబాబు, ఆర్.వెంకటేశ్వరావు(బందరు బాబీ), వి.వెంకటేశ్వర రావు, పి.వాసు, కె.అరవింద్, శిరంశెట్టి కృష్ణ, శశి కుమార్, సంజయ్, మద్దిరాల.వెంకట్ , దీక్షితులు, రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లోని పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై బుధవారం స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కలెక్టర్ గౌతమ్ పొట్రు ని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ప్రధానంగా కేపిహెచ్బి డివిజన్ 3వ ఫేస్ లోని రమ్య గ్రౌండ్ స్థలానికి సంబంధించి విద్యా శాఖ నుంచి త్వరగా అనుమతి పత్రాన్ని ఇప్పించవలసిందిగా కోరారు.. దీనివల్ల నిరుపేదలకు ఉపయోగపడే నందమూరి తారక రామారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మించుటకు దాతలు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ కు తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి తో గతంలో రమ్య గ్రౌండ్ స్థలాన్ని ప్రభుత్వానికి హ్యాండ్ ఓవర్ చేయడం జరిగిందని ఇక్కడ స్కూల్ నిర్మితమైతే ఎంతోమంది నిరుపేదల విద్యార్థులకు మేలు చేసిన వారమవుతామని ఇందుకు దాతలు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# జియో ఇన్ఫోకామ్ ఉద్యోగులకు ఉచితంగా హెల్మెట్ డిస్ట్రిబ్యూషన్

## పిలియన్ రైడర్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి - బేగంపేట టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్‌బీ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ శ్రీ.కొత్తకోట శ్రీనివాస రెడ్డి మరియు ట్రాఫిక్ అడిషనల్ సి.పి శ్రీ. విశ్వ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు బుధవారం జియో ఇన్ఫోకామ్ , సోమాజిగూడ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరం, ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ప్రమాదం. వాహనాలకు భీమా తప్పనిసరిగా చేయించాలి. ఈ కార్యక్రమంలో హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జియో ఇన్ఫోకామ్, సోమాజిగూడ ఉద్యోగులకు ఉచితంగా హెల్మెట్స్ పంపిణి చేయటం జరిగింది. ఇట్టి కార్య క్రమములో 150 మంది ఉద్యోగులు మరియు టి టి ఐ బేగంపేట సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల కోసం జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డివిజన్ లో చేపట్టాల్సిన డెవలప్మెంట్ పనుల కోసం మున్సిపల్ జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ బుధవారం కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కమ్యూనిటీ హాల్స్ ,సీసీ రోడ్స్, నూతన వార్డ్ ఆఫీస్ నిర్మాణ పనుల గురించి చర్చించారు. తమ డివిజన్లో ప్రజల సంక్షేమార్థం తాము విన్నవించిన పనులను చేపట్టి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న పనులను సైతం పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ ను కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ కుమార్, జి ఆర్ సందీప్, కే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్ భవనం త్వరితగితన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్, రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులు కార్యక్రమం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని సీనియర్ సిటిజన్ వారికీ తన చేతులమీదుగా పంపిణి చేసారు. అదేవిధంగా చరబండ రాజు కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ స్కూల్ భవనం ను పరిశీలించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయమని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దామని, మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం చేద్దామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సూచించారు. బుధవారం వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ సమావేశంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సౌజన్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వివిధ రకాల కెమికల్స్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతోందన్నారు. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సుబ్బారావు, కో కన్వీనర్ రచ్చ చక్రధర్, జాయింట్ కన్వినర్ మైలారం అశోక్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భూపాల్, మురళి, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్‌ను నియోజవర్గం చేయాలి సామాజిక సేవ కార్యకర్త ప్రసాద్



రాయికోడ్', సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ ను నియోజవర్గం చేయాలి డిమాండ్ ఇంకెంత దూరం రాయికోడ్ పై చిన్నచూపు వదిలి నియోజకవర్గం ఏర్పాటు చేయండి.రాయికోడ్ మండల కేంద్రంగా అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు కోసం డిమాండ్లు బార్డర్ లో ఉండటం వల్ల అభివృద్ధికి నోచుకోవడం లేదనే నైరాశ్య గతంలో జహీరాబాద్, నారాయణఖేడ్ ఇప్పుడు అందోల్ విలీనాల గేమ్ లో అభివృద్ధి శూన్యం రాజకీయ పదవుల్లోనూ సెకండ్ గ్రేడ్ సిటిజన్స్ గా మారిపోయామని మండల నాయకుల భావన సోషల్ మీడియాలో 'సేవ్ రాయికోడ్ వియ్ వాంట్ కాన్స్టిట్యూఎన్సీ' క్యాంపెయన్ రోజు రోజుకు పెరుగుతున్న మద్దతు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్లను దేశవ్యాప్తంగా డీలిమిటేనషన్ అనేది గత కొంత కాలంగా చర్చనీయాంశం అవుతున్నది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే 2026 అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ భౌగోళిక సరిహద్దులను ఓఆర్ఆర్ వరకు విస్తరించేలా ప్రణాళికలు రచిస్తున్నది. ఇక రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోనూ కొత్తగా అసెంబ్లీ నియోజకవర్గాల ప్రతిపాదనల డిమాండ్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలాన్ని సైతం నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలనే డిమాండ్లు క్రమంగా పెరుగుతున్నాయి. తమ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవాలన్నా.. తమ ప్రాంతం వారికి రాజకీయ అస్తిత్వం దక్కాలన్నా రాయికోడ్ కేంద్రంగా అసెంబ్లీ నియోజకవర్గం రూపుదిద్దుకోవడమే పరిష్కార మార్గం అని, లేకుంటే పరాయిపాలనలో మగ్గినట్లుగానే ఈ ప్రాంత ప్రజల బతుకులు మారుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో 'సేవ్ రాయికోడ్.. వియ్ వాంట్ కాన్స్టిట్యూఎన్సీ' నినాదంతో క్యాంపెయిన్ మొదలైంది. ఎంత పెద్ద గమ్యం అయినా తొలి అడుగుతోనే ప్రారంభం అవుతుందన్న చందంగా కొంత మంది యువకులు సోషల్ మీడియాలో ప్రారంభించిన రాయికోడ్ నియోజకవర్గం ఏర్పాటు డిమాండ్ నినాదం క్రమంగా ఈ ప్రాంతంలో బలం పుంజుకుంటున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగానే ప్రత్యేక రాష్ట్రంలోనూ తమ ప్రాంతం అభివృద్ధి, పదవుల విషయంలో జరుగుతున్న అన్యాయంపై క్రమంలో యువకులు, పెద్దల్లో ఆలోచన సరళి మారుతున్నది. దీంతో త్వరలో జరగబోయే నియోజరకవర్గాల పునర్విభజన ప్రక్రియలో ఈ ప్రాంతాన్ని నియోజకవర్గం సాధిస్తామనే కొత్త ఆశలు పురుడుపోసుకుంటున్నాయి.

స్వరాష్ట్రంలోనూ పరాయి బతుకులే రాయికోడ్ మండలం ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ లో భాగంగా ఉంది. ఈ మండలంలో 37 గ్రామాలు అందులో నాలుగు నిర్జన గ్రామాలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ మండలం జనాభా మొత్తం 40,732 మంది. రాయికోడ్ మండలం మొదట్లో జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండేది. 1957లో జహీరాబాద్ నియోజకవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే జహీరాబాద్, కోహీర్, ఝరాసంగం, రాయికోడ్, న్యాల్ కల్ మండలాలు ఈ సెగ్మెంట్ లో ఉండేవి. ఆ తర్వాత 1978 ఎన్నికల్లో న్యాల్ కల్ మండలాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గంలో విలీనం చేయగా 2009లో జహీరాబాద్, న్యాల్ కల్, కోహీర్, ఝరాసంగం మండలాలతో జహీరాబాద్ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. రాయికోడ్ మండలాన్ని అందోల్ నియోజకవర్గంలో విలీనం చేశారు. రాయికోడ్ మండలం ఇటు జహీరాబాద్, అటు అందోల్, నారాయణ ఖేడ్ ఈ మూడు నియోజకవర్గాలకు బార్డర్ కావడం వల్ల ఇక్కడి ప్రజలతో ప్రభుత్వాలు విలీనం పేరుతో చెడుగుడు ఆడటమే తప్ప పూర్తి స్థాయిలో అభివృద్ధిపై దృష్టి సారించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అభివృద్ధి పనులు, పార్టీలు, ప్రభుత్వ పదవులు అన్ని నియోజకవర్గ కేంద్రాలకు సమీప మండలాలకు చెందిన నేతలకే వరిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాయికోడ్ మండలం వారికి సరైన ప్రాతినిథ్యం లేక అవకాశాల కోసం ఎదురు చూడటమే తప్పా మరో గత్యంతరం టాక్ వినిపిస్తోంది. తెలంగాణ ఏర్పడ్డాక కూడా ఇదే పరిస్థితి ఉందని ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా అందోల్ నియోజకవర్గంలో రాయికోడ్ మండల ప్రజలు సెకండ్ గ్రేట్ సిటిజన్లుగా మారుతున్నామనే ఆవేదనలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని ఉన్నా అల్లుడినోట్లో శని అనే చందంగా అన్ని వనరులు ఉన్నా అభివృద్ధికి చొరవ తీసుకునే తమ ప్రాంత పాలకులు, నాయకులు లేకపోవడం తమకు శాపంగా మారుతుందనే ఆవేదనలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్లు ధ్వసంమై దశాబ్దాలు గడుస్తున్నా తట్టెడు మట్టిపోసి ఈ ప్రాంత ప్రజల బతుకులకు కాస్త స్వాంతన కల్పిద్దామన్న సోయి దశాబ్ధాలుగా పాలకులకు పట్టడం లేదు. డిగ్రీ కాళాశాల లేక ఎంతో మంది విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపేస్తే పట్టించుకునే దిక్కులేదు. ఇప్పటికీ రాయికోడ్ మండలంలోని అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదంటే ఈ ప్రాంతం పట్ల పాలకుల శీతకన్ను ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మౌళిక వసతుల కల్పన అంశాలు ఇలా ఉంటే ఇక పాలన వ్యవహారాల్లో, ప్రభుత్వ పదవులు, సీట్ల కేటాయింపుల్లో రాయికోడం మండలానికి మొదటి నుంచి మొండిచేయి చూపడం పార్టీలన్నిటికి పరిపాటిగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యమైన పదవులన్నీ నియోజవకవర్గ కేంద్రానికి సమీపంలో ఉన్న వారికే కట్టబెడుతూ బార్డర్ లో ఉన్న తమవరకు నామమాత్రపు పదవులతో సరిపెడుతున్నారనే విమర్శలు బగ్గుమంటున్నాయి.

**నియోజకవర్గం ఏర్పాటే పరిష్కారం: సామాజిక సేవ కార్యకర్త ఎల్గోయి ప్రసాద్**

మొదటి నుంచి రాయికోడ్ మండలంపై వివక్ష జరుగుతూనే ఉంది. అభివృద్ధిలో, రాజకీయ, ప్రభుత్వ పదవుల్లో ఈ ప్రాంతానికి సరైన ప్రాతినిథ్యం దక్కడం లేదు. దాంతో మా గొంతు వినిపించే పరిస్థితులే లేవు. ఏ పదవులైనా, అభివృద్ధి పనులైనా మొదట అందోల్ నియోజకవర్గానికి భౌగోళికంగా సమీపంలో ఉన్న మండలాలకు ఫస్ట్ ప్రయార్టీ కల్పించి చివర్లో రాయికోడ్ మండలాన్నిను పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ సమస్యకు రాయికోడ్ కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయడమే పరిష్కారం అని మేము నమ్ముతున్నాం. అందువల్ల రాయికోడ్ నియోజకవర్గం సాధనే లక్ష్యంగా ప్రస్తుతం సోషల్ మీడియాలో క్యాంపెయిన్ ప్రారంభించాం. తమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై యువత సానుకూలంగా స్పందిస్తున్నదని. న్యాయమైన ఈ డిమాండ్ విషయంలో రాజకీయ పార్టీలు, విద్యార్థులు, మేధావులు విస్తృతంగా చర్చ చేయాలి. నిజానికి పెరిగిన జనాభా కారణంగా రాయికోడ్ మండలానికి చెందిన అనేక రెవెన్యూ గ్రామాలు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్లు ఉన్నాయి. వాటిని మండలాలుగా చేసి ఆతర్వాత రాయికోడ్ మండల కేంద్రంగా ఆ చుట్టు పక్కల మండలాలను కలుపుతూ కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. ఈ విషయంలో సమిష్టిగా ప్రయత్నం చేస్తే తప్పక నెరవేరుతుందనే నమ్మకం మాకుంది. ఈ దిశగా మండల ప్రజల ఆదేశం మేరకు ప్రభుత్వం సానుకూల ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం

# గణేష్ నిమజ్జన ఏర్పాటు పనులను పరిశీలించిన కార్పొరేటర్ పుష్పా నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : గణపతి నిమర్జన కార్యక్రమాలలో భాగంగా రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం లో ఉన్న కోనేరులో నిమర్జనం కొరకు ఏర్పాట్లను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్,ఏఈ ప్రభు,జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పరిశీలించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్

# ఇద్దరికీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ మండలాలలోని ఉపాధ్యాయులను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. అందులో పెద్ద శంకరం పేట మండలంలోని ఎంపీపీస్ బాలికల ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు గజవాడ చంద్ర ప్రకాష్, మల్కా పూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కు చెందిన ఎస్ జీ టి ఉపాధ్యాయుడు శేఖర్ గౌడ్, లు ఈ అవార్డ్ లు పొందిన వారిలో ఉన్నారు. వారు జిల్లా అవార్డు లకు ఎంపికైనందుకు మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరిచారు. ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకువచ్చి మండలానికి వన్నె తేవాలని మండల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా పీ ఆర్ టి యు మాజీ గౌరవ అధ్యక్షులు, రామచంద్ర చారి, రాష్ట్ర పీ ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు కరణం వెంకట రవీందర్, నాయకులు సత్యకుమార్, ప్రసన్న, గోపీ తదితరులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని మాద్చుట్పల్లి గ్రామానికి చెందిన కాయిత రమేష్(38) అనే వ్యక్తి మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం కాయిత రమేష్కు అదే గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఇంటికి ఇల్లరికపు అల్లుడిగా వెళ్లాడు. రమేష్కు 2009 స్వప్నతో వివాహం జరుగగా వారికి ఇద్దరు మారులున్నారు. రమేష్ ప్రైవేట్గా ఎలక్ట్రిషియన్గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రోజు మాదిరిగా ఉదయం ఇంట్లో నుంచి తన ద్విచక్ర వాహనంపై పని కోసం పెద్దశంకరంపేటకు వచ్చాడు. పని ముగించుకుని రాత్రి పది గంటల సమయంలో స్వగ్రామం మాద్చుట్పల్లికి వెళ్తూ ఉత్తులూరు గేటు వద్ద అతని ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయాడు. తలకు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోద చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఎన్ జి ఓ ద్వారా సహాయం




రామచంద్రపురం మేజర్ న్యూస్ : స్వచ్ఛంద సంస్థ కేరింగ్ హ్యాండ్స్ తెలంగాణ మోడల్ స్కూల్, వెలిమెలకి క్రీడా వస్తువులు, పోటీ పరీక్షల పుస్తకాలు మరియు నిఘంటువులను అందించింది. వస్తువులలో క్రికెట్ కిట్, టెన్నికాయిట్ రింగ్‌లు, బ్యాడ్మింటన్ రాకెట్‌లు, ఇంగ్లీష్ నుండి ఇంగ్లీష్ డిక్షనరీలు, ఇంగ్లీష్ నుండి హిందీ డిక్షనరీలు, ఎన్.ఎం.ఎం. ఎస్ పుస్తకాలు మొదలైనవి ఉన్నాయి. ఎన్జీవో వ్యవస్థాపకుడు మరియు సంస్థ యొక్క %వీతీ% అజిత్ సభ్యుడు %వీతీ ణ%. రాజ్ కుమార్ సంస్థను సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులు కష్టపడి పనిచేయాలని, ఇలాంటి అద్భుతమైన సంస్థలో భాగమైనందుకు గర్వపడాలని శ్రీ రాజ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్ ఇప్పటివరకు సందర్శించిన అత్యుత్తమ సంస్థ అని అన్నారు. ప్రిన్సిపాల్ రామ్‌ప్రసాద్ నేతృత్వంలోని ఉపాధ్యాయ బృందం అద్భుతంగా పని చేస్తోంది. సంస్థకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో
శ్రీ రామ్ ప్రసాద్ ప్రిన్సిపాల్ శ్రీ రాజ్ కుమార్ మరియు ఎన్ జి ఓ మద్దతు కోసం ధన్యవాదాలు తెలిపారు. తమ సంస్థ విద్యారంగంలో రాణించేలా కృషి చేస్తుందని, సమాజం ఆశించే విధంగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పలు అంశాలను ప్రదర్శించారు.

# ఎమ్మెల్యే సునీతా రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేస్తే

- కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్
- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్





నర్సాపూర్: మేజర్ న్యూస్ : కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సునీతా రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకుల్లారా మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ 50 ఏళ్ల పాలల్లో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ప్రజలు తిరస్కరించిన వ్యక్తి ప్రజలు చేత ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎమ్మెల్యే సునీతా రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం ఆయన అన్నారు. వ్యక్తిగత విమర్శలు మానుకొని ప్రజల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే సునీతా రెడ్డిని వ్యక్తిగత విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే నర్సాపూర్ నియోజకవర్గంలో విద్యాసంస్థలు ఏర్పాటు చెక్ డ్యాముల్లు లింకు రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు కాలేదు అన్నారు. రైతులకు రైతు భరోసా కాలేదని రుణమాఫీ అందరికీ అందలేదని ఆరోపించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సొంతగ్రామం అయినా రెడ్డిపల్లి లో కాంగ్రెస్ పాలనలో 20 ఏళ్ల నుంచి పార్టీలో ఉంటూ గ్రామానికి ఏమీ అభివృద్ధి చేశావని ఇప్పటివరకు ఇంకా అందరికీ రుణమాఫీ నీ గ్రామంలో అందిందా చూసుకొని మాట్లాడటం నేర్చుకోవాలని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ఆవుల రాజిరెడ్డి ఏ పదవి లేకుండా ప్రజలు తిరస్కరించిన ఇంకా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నడం సమంజసం అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడి గెలుపొందిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని వ్యక్తిగత విమర్శలు చేసే స్థాయి ఆంజనేయులు గౌడ్ రాజిరెడ్డిలకు లేదన్నారు. ఇప్పటికైనా స్థాయిని మరిచి మాట్లాడడం మానుకోవాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా మాజీ మంత్రి హరీష్ రావు పై కాంగ్రెస్ గుండాలు వరద బాధితులకు సహాయం అందించడానికి వెళ్లిన ఆయనపై దాడి చేయడం దారుణమని టిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ , మాజీ జెడ్పిటిసి బాబ్యానాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్ , సత్యం గౌడ్ మాజీ ఎంపీపీ హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు భోగ శేఖర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, మాజీ సర్పంచులు, నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మా పంట పొలాలను కాపాడండి

## వరద నీరుతో నీట మునిగిన వరి పంట.. నష్టపరిహారం అందించాలని రైతులు వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఇటీవల నిర్మించిన 765 డిజి రోడ్డు పనుల్లో భాగంగా కల్వర్టు నిర్మించారు. కల్వర్టులో నుండి వస్తున్న వరద నీరు తమ పొలాలపై వెళ్లడం ద్వారా పంటలు నష్టపోతున్నామని రైతుల ఆవేదన గురవుతున్నారు. ఆ వరద నీటిని పంట పొలాలకు వైపు రాకుండా పూర్వం మాజీ సర్పంచ్ బ్రహ్మచారి ఇంటి వెనుక కల్వర్టు నుండి కాలువ ద్వారా నీళ్లు వెళ్లేవని అట్టి నీళ్లను యధావిధిగానే వెళ్లేలా చూడాలని అధికారులకు రైతులు కోరారు. కొత్తగా అట్టి నీటిని మరలిచినట్లయితే వరి పంట వేసిన 70 మంది రైతుల పంట పొలాలు మునిగిపోతాయని రైతులు వాపోతున్నారు. గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద నీరుకు వరి పంట పూర్తిగా మునిగిపోయిందని. పంట నష్టపోయిన మాకు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.అలాగే ఆ వరద నీటిని బ్రహ్మచారి ఇంటి వెనుక నుండే వెళ్లేలా కాలువను నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు రామచంద్ర రెడ్డి,బీజ్జా సంపత్,బీజ్జాదాస్,రమేష్,గెల్లు శ్రీశైలం,సిద్దరాములు, చోటమియా,లద్దసుగుణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలను చూసి చలించిపోయిన ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

- పారిశుధ్య నిర్వహణ లోపం... ప్రజల పై శాపం.
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే డెంగ్యూ మరణాలు.
- డెంగ్యూ తో మృతి చెందిన కనక లక్ష్మి కుటుంబాన్ని పరామర్శ.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామాని కి చెందిన సూతరి కనకలక్ష్మి ఇటీవల డెంగ్యూ జ్వరం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం రోజున పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన ఆమె మృతి వివరాలు తెల్సు కొని ఇద్దరు చిన్న పిల్లలు చూసి చలించిపోయారు.. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపం వలనే డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్రకు నిదర్శనం... పారిశుధ్య నిర్వహణ లోపం తో ప్రజలకు జ్వరాలు శాపంగా మారాయనీ అన్నారు. తడకపల్లి గ్రామానికి చెందిన కనక లక్ష్మి డెంగ్యూ జ్వరం తో మృతి చెందింది ఆమె చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి లో సరైన సేవలు లెక ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స కు ఎకరం భూమి అమ్ముకొని 25లక్షలు ఖర్చు చేసిన ప్రాణాన్ని కాపాడలేక పోయారు.. ఇద్దరు చిన్న పిల్లలు జీవితాలు ఆగం చేసి , ప్రభుత్వం రోడ్డున పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం మొద్దు నిద్రను విడి పారిశుధ్య నిర్వహణ చెపట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలను అందించాలని డిమాండ్ చేశారు..

# విద్యుత్ స్థంబాల మరమత్తు

## మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని 13వ వార్డులోని పాత మున్సిపల్ ఆఫీస్ సూర్య నగర్ కాలనీ వాటర్ ట్యాంక్ రోడ్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 9 మీటర్ల రెండు కరెంటు స్తంభాలు వేయించడం జరిగింది. భారీ వర్షాలకు దెబ్బతిన్న, అలాగే రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాలను పక్కకు జరిపించారు. స్తంభాల వైరకు విద్యుత్ వైర్లకు ఆనుతున్న చెట్టుకొమ్మలను చెట్లను తొలగించారు, ఈ కార్యక్రమంలో విద్యుత్, మున్సిపాలిటీ సిబ్బంది కాలనీవాసులు 13వ వార్డు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : విశ్రాంత ఉపాద్యాయుడు తెలంగాణ ఉద్యమ కారుడు జాన్ వేస్లీ ఇటీవల గుండె పోటు తో మృతి చెందగా బుధవారం రోజున రావూరుకుల గ్రామం లో వారి కుటుంబాన్ని , బూరుగు పల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గురువయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు.. వారి అకాల మృతి పట్ల తీవ్ర దిగ్బ్రాంతికి లోనయ్యారు,ఉపాధ్యాయునిగా తన ఉద్యోగ ధర్మం తో పాటు సామాజిక సేవలో భాగస్వామ్యం అయ్యే వాడని, పేద లకు సేవ చేయడం లో ముందున్నారని సేవకు మారు పేరుగా నిలిచారాని తన సేవలను కొనియాడారు.. తెలంగాణ ఉద్యమం లో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ కారుడు వేస్లీ అన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ కి తనకి వ్యక్తి గతంగా ఎంతో ఆత్మీయత ఉందని గుర్తు చేసుకున్నారు... ఆయన మృతి బాధకరమన్నారు..పార్టీ కోసం పని చేసిన గురువయ్య కుటుంబ సభ్యులకు పది వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగ ఉంటానాని భరోసానిచ్చారు...

# నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**-ఎస్సై పోచయ్య**



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రులు- మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని రేగోడు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ మీటింగ్ లో ఎస్సై పోచయ్య బుధవారం అన్నారు. ఎస్సై మాట్లాడుతూ పండగలను శాంతియుతంగా కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# హైడ్రా పేరుతో రూ: 20 లక్షలు చీటింగ్ చేసిన ఫిజియోథెరపీ డాక్టర్ బండ్ల విప్లవ్ సిన్హా

**డికాయ్ ఆపరేషన్ లో నిందితున్ని రెడ్ హాండెడ్ గా పట్టుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు..**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**






సంగారెడ్డి మేజర్ న్యూస్ : హైడ్రా పేరుతో రూ: 20 లక్షలు చీటింగ్ చేసిన ఫిజియోథెరపీ డాక్టర్ బండ్ల విప్లవ్ సిన్హా.
డికాయ్ ఆపరేషన్ లో నిందితున్ని రెడ్ హాండెడ్ గా పట్టుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు..
వివరాలు వెల్లడించిన ఎస్పీజిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "బండ్ల విప్లవ్ సిన్హా తండ్రి వీరయ్య, వయసు 42 సంవత్సరాలు, ఇంటి నంబర్ 61, సాయి విల్లాస్ కాలనీ, అమీన్ పూర్ మున్సిపాలిటీ మరియు మండలం, సంగారెడ్డి జిల్లాలో నివాసం ఉంటూ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ గా పని చేస్తున్నారు. ఇతని సొంత గ్రామం ఖమ్మం పట్టణం మరియు జిల్లా. గత ఏడు సంవత్సరాలుగా అమీన్ పూర్ లో అద్దె ఇంట్లో నివాసం ఉండేవాడు. అమీనపూర్ చుట్టుపక్కల ఉండే వ్యక్తుల మాదిరిగా ఖరీదైన ఇళ్లలో ఉంటూ విలాసవంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకుని, అమీన్ పూర్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించగా ఇక్కడ ఎక్కువగా నాన్ లోకల్ వారు ఉండి మరియు ప్రభుత్వ స్థలాల్లో, ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ లలో అక్రమ ఇండ్ల నిర్మాణాలను చేపట్టడం గమనించి, వారిని ఎలాగైనా బెదిరిస్తే వారి వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేయవచ్చని నిర్ణయించుకొని అతని ఇంటికి సోషల్ వర్కర్ ఆక్టివిస్ట్ అని ఫ్లెక్సీ బోర్డు పెట్టుకున్నాడు. అప్పటినుండి చుట్టుపక్కల ప్రాంతాల్లో, చెరువులు, కుంటలకు ఆనుకొని మరియు ప్రభుత్వ స్థలంలో ఎవరైనా ఇల్లు కడితే అట్టి ఇంటి యజమానులు/ బిల్డర్ల వద్దకు వెళ్లి వారిని బెదిరించి, వారి గురించి పేపర్ లో రాయిస్తాను అని కలెక్టర్/ రెవెన్యూ/ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించాడు. గత కొంతకాలంగా నిందితుడు బండ్ల విప్లవ్ సిన్హా నివాసం ఉండే సాయి విల్లాస్, ఫ్యూజన్ స్కూల్ వెనకాల అమీన్పూర్ చెరువు నుండి వచ్చే నాలా కు అనుకొని ".మెకార్ " ప్రాజెక్టు ఎల్.ఎల్.పి. పేరుతో ఒక పెద్ద నిర్మాణ సంస్థ విల్లా నిర్మాణాలు చేయుచున్నది, అట్టి ప్రాజెక్టుకు వెళ్లేదారి అమీన్ పూర్ చెరువు మధ్యలో నుండి కలదు. నిందితుడు అట్టి వ్యక్తుల వద్దకు వెళ్లి మీరు వేసిన రోడ్డు నాలా ప్రవాహానికి అడ్డు వస్తుంది, ఈ ప్రాజెక్టు అక్రమంగా నిర్మిస్తున్నారని చెప్పి వారిని ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించాడు. తేదీ 14.08.2024 నాడు హైడ్రా కమిషనర్ అయిన రంగనాథ్ అమీన్పూర్ కు వచ్చి వెళ్ళిన తరువాత ఆ రోజు రాత్రి నిందితుడు "మెకార్ " ప్రాజెక్టు ఎల్.ఎల్.పి. రాజేందర్ కు వాట్స్ ఆప్ కాల్ చేసి వారిప్రాజెక్టు పక్కన గల ఇరిగేషన్ నాలా గురించి కలిసి మాట్లాడాలి అని అన్నాడు. దానికి అతను సరే అన్నాడు. తేదీ 18.08.2024 నాడు మధ్యాహ్నం పిస్తా హౌస్, అశోక్ నగర్ దగ్గర కలుద్దాం అని వాట్స్ ఆప్ ద్వారా మెసేజ్ చేశాడు. అతను దానికి అంగీకరించి ఆ రోజు కలవడం జరిగింది. అక్కడ నిందితుడు రంగనాథ్ సార్ తో దిగిన ఫోటోస్ చూపించి, రంగనాథ్ సర్ ను చాలా దగ్గర అని, అమీన్పూర్ గురించి ఏదైనా నన్నే అడుగుతాడు అని చెప్పి, ప్రాజెక్టు జోలికి రావోద్దు అంటే నాకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసి, చివరగా 16 లక్షలలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినాడు. దానికి గాను నేను వారికి అన్నీ రకాలుగా సహాయంగా ఉంటానని లేకపోతే రోజు న్యూస్ పేపర్ లలో తప్పుగా రాయిస్తానని బెదిరించాడు. ఆ తరువాత కూడా రెండు మూడు సార్లు వాట్స్ ఆప్ ద్వారా మెసేజ్ లు చేశాడు. ఆ తరువాత మళ్ళీ తేదీ 25.08.2024 నాడు గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీ నందు అప్రిక్స్ కాఫీ హౌస్ నందు కలుద్దాం అనగా ఆరోజు అక్కడ అతను, పార్టనర్ తో వచ్చి కలిసాడు. ఆ రోజు అడిగిన డబ్బులు ఇవ్వకుంటే రోజు పేపర్ లో ప్రాజెక్టు గురించి అసత్య ప్రచారం చేయిస్తానని, అదే విధంగా హైడ్రా కు ఫిర్యాదు చేస్తానని, డబ్బులు ఇస్తే పేపర్ లో రాకుండా మరియు హైడ్రా ఏమి చేయకుండా చూసుకుంటనని బెదిరించాడు. తేదీ. 03.09.2024 నాడు రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి మరియు మరొక ఇద్దరు కలిసి నిందితుడు బండ్ల విప్లవ్ సిన్హా ఇంటికి వచ్చి అతను అడిగిన డబ్బులలో రాజేంద్రనాథ్ 2 లక్షల రూపాయలను అడ్వాన్స్ గా ఇవ్వగా, డికాయ్ ఆపరేషన్ లో ఉన్న టాస్క్ ఫోర్స్, అమీన్ పూర్ పోలీస్ వారు అట్టి డబ్బుతో సహ నిందితున్ని పట్టుకోని, క్రైమ్ నెంబర్ 563/2024 సెక్షన్ 308 (5) బి.యన్.యస్. ఆక్ట్ ప్రకారం అమీన్ పూర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, నిందితున్ని రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎవరైనా హైడ్రా పేరుతో, బెదిరింపులకు పాల్పడితే అట్టి వ్యక్తుల గురించిన సమాచారాన్ని నేరుగా నా నెంబర్ 8712656777 కు ఫోన్ ద్వారా గాని వాట్స్ ఆప్ ద్వారా గాని సమాచారం అందించాలని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రెస్ మీట్ నందు అదనపు ఎస్పీ. ఎ.సంజీవరావ్, అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, సిసియస్ ఇన్స్పెక్టర్ మల్లేశం, యస్. బి. ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ స్థితి దయనీయంగా మారింది

**రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్**



రామాయంపేట మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రామయంపేట శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 31,సెప్టెంబర్ 1, తేదీలల్లో నల్గొండలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో విద్య రంగ స్థితి మరియు రాష్ట్ర స్థితి చర్చించడం జరిగిందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదు నియంత పోకడలు పోవడం లేదు గత పాలకులు విద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. పేద మధ్య తరగతుల సంజీవని లాగా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడుచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు గత మూడు సంవత్సరాలుగా 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు పెండింగ్ లో ఉన్న ఈ ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు తీవ్రంగా పరగనిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్ ద్వారా పదిహేను లక్షల పైగా విద్యార్థులు ఆధారపడి చదువుతున్నారు. ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతుంది. పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు భాను అర్జున్.దుర్గప్రసాద్.దీక్షిత్.భరత్ మణికంత.స్వాతిక.జయంతి తదితరులు పాల్గొన్నారు

# న్యూ జర్నలిస్టు కాలనీలో పర్యటించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 181 లో గల న్యూ జర్నలిస్టు కాలనీలో కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. గతంలో కాలనీ సమీపంలో కాలువ ఉండేదని మల్లంపేటకు చెందిన పలువురు హైడ్రాను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల నేపథ్యంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి రెవెన్యూ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. కాగా 1940 నుంచి కాలనీలో ఎటువంటి కాలువ ఆనవాళ్లు లేవని రెవెన్యూ అధికారులు కలెక్టర్కు విన్నవించారు. రికార్డుల ప్రకారం లేని కాలువపై వచ్చిన ఫిర్యాదులను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ చిట్ట సత్యనారాయణ జర్నలిస్టు కాలనీలో ప్రైమరీ పాఠశాల ఏర్పాటుకు అధికారులు చొరవ చూపి ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీలో మౌలిక వసతులు అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్కు కోరారు. సమస్యల పరిష్కారానికి తగువిధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి,ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, సర్వేయర్ రామభద్రం, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ భార్గవ్, మాజీ వార్డ్ మెంబర్లు, స్థానికులు పాల్గొన్నారు.



# మెదక్‌లో ఘనంగా పోషణ మాసోత్సవాలు

**అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ మాసోత్సవాలు నిర్వహించిన టీచర్లు**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాలను ఆయా అంగన్‌వాడీ సెంటర్లలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పిట్లంబేస్, వడ్డెర కాలనీల్లోని అంగన్?వాడీ సెంటర్లలో ఐసీడీఎస్? ఉన్నతాధికారుల సూచనల మేరకు సంబంధిత శాఖ అధికారిణి నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు స్మరణ, రేణుక, పోచమ్మ, మమత, లక్ష్మీ, శివరాణి, కవిత తదితరులు పౌష్టికాహారంపై మినిట్స్, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, బెల్లం, పాలు, గుడ్లు, చేపలు, మాంసం ప్రతిరోజూ తినే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా పిట్లంబేస్ అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్లు రేణుక, స్మరణ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మాట్లాడుతూ... చైల్డ్ మ్యారేజ్, వరకట్న వేధింపులు, గృహహింస, సఖి సేవల గురించి వివరించారు. బాలికలకు అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్లు 181,1098,100 అత్యవసరంలో ఉపయోగించుకోవాలని సూచించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా .తల్లులందరికీ సరైన పోషకాహారం, సమతుల ఆహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పెరుగుదల కుంటు పడితే జరిగే అనర్ధాలు, తీవ్ర లోప పోషణకు సంబంధించి వివరాలను గర్భిణిలు, బాలింతలు, మహిళలకు తెలిపారు. మెంటల్ హెల్త్ ప్రోగ్రాం సోషల్ వర్కర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా మానసిక సమస్యలు ఉంటే14416 టోల్ ఫ్రీ కి కాల్ చేసి కౌన్సిలింగ్ సేవలు కూడా పొందవచ్చనన్నారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారం తీసుకుంటామని... అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

# సనోఫీ ఇండియా సోషల్ ఇంపాక్ట్ ఇనిషియేటివ్ మద్దతుతో ఆర్ఎస్ఎస్డిఐ చేపట్టిన టైప్ 1 డయాబెటిస్ ప్రోగ్రామ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : టైప్1 డయాబెటిస్ (టీ1డి)పై తమ సామాజిక ప్రభావ కార్యక్రమం హైపోగ్లైసీ మియా హైపర్గ్లైసీమియాను తగ్గించడానికి సంబంధించి సానుకూల ఫలితాల ను అందిస్తోందని రీసెర్చ్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఇన్ ఇండియా ఆర్ఎస్ ఎస్డిఐ,సనోఫీ ఇండియా లిమిటెడ్ తెలిపాయి.దాని ఫలితంగా మెరుగైన సంరక్షణ, రోగనిర్ధారణ చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నాయి. ప్రామాణిక మార్గదర్శకాల ప్రకారం పిల్లలు, యువకులను ప్రభావితం చేసే ఈ ఆటోఇమ్యూన్ తీవ్రమైన స్థితి రోగనిర్ధారణ,నిర్వహణకు వీలు కల్పించడా నికి సార్వత్రిక ప్రమాణాలతో కూడిన సంరక్షణను రూపొందించడానికి ఈ ప్రోగ్రామ్ సహాయపడింది. ఈ కార్యక్రమం రోగులకు, సంరక్షకులకు, ఆరోగ్య సంరక్షణ నిపుణులకు టైప్1 మధుమేహం నిర్వహణపై అవగాహనను అందిస్తుంది. ఈ పరిస్థితితో జీవిస్తున్న 1,400 పైగా నిరుపేద పిల్లలకు ఉచిత ఇన్సులిన్, సిరంజిలు, లాన్సెట్స్, గ్లూకోజ్ స్ట్రిప్స్ కోసం నిధులు అందిస్తుంది. ఈ కార్యక్రమం హైపోగ్లైకేమియాను (వారానికి 1 నుండి 4 సార్లు) ఎదుర్కొంటున్న పిల్లల సంఖ్యను 46% (వర్సెస్ 70%) హైపర్గ్లైకేమియాను (వారానికి 1 నుండి 4 సార్లు) ఎదుర్కొంటున్న పిల్లల సంఖ్యను 25% (వర్సెస్ 52%) తగ్గించింది. భారతదేశ వ్యాప్తంగా టైప్ 1 డయాబెటిస్తో బాధపడుతున్న 1400 పైగా మంది పిల్లలు ఈ సోషల్ ఇంపాక్ట్ ప్రోగ్రామ్లో చేరారు, వారిలో 72మంది పిల్లలు తెలంగాణకు చెందినవారు. భారతదేశంలో జువెనైల్ లేదా ఇన్సులిన్ ఆధారిత డయాబెటిస్గా సూచించబడే టైప్ 1 డయాబెటిస్తో జీవిస్తున్న వ్యక్తులు, వారి సంరక్షకులు మధుమేహ నిర్వహణ లో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే టీ1డి కు చికిత్స చేయడానికి, నిర్వహించడానికి శిక్షణ పొందిన వైద్యులు,ఎడ్యుకేటర్స్, పోషకాహార నిపుణులు, ఇతర సహాయక సిబ్బందితో కూడిన ప్రత్యేక కేంద్రాలు చాలా తక్కువ. దీనికి సంబంధించి ప్రజలకు అవగాహన లేకపోవడంపై ఇతర సవాళ్లలో ముఖ్యంగా సెమీ -అర్బన్, గ్రామీణ ప్రాంతాల సామాజిక,ఆర్థిక భారం, సరైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల ను పొందడం వంటి అంశాలున్నాయి. ఆలస్యమైన రోగనిర్ధారణ, ఇన్సులిన్ కు సంబంధించి పేలవమైన కోల్డ్ చైన్ మేనేజ్మెంట్ నిర్వహణ, రోగులు, సంరక్షకులకు తగినంత అవగాహన అందించకపోవడం వంటి సంక్లిష్టతల కారణంగా పై సమస్యలు జటిలమయ్యాయి. అంతేగాకుండా టైప్1 మధుమేహం ఉన్న వ్యక్తులు ముఖ్యంగా బాలికలు సామాజిక ఒంటరితనం ఎదుర్కొంటున్నారని కూడా గమనించవచ్చు. ఈ సామాజిక ప్రభావ కార్యక్రమం ద్వారా మేం మాతో చేరడానికి ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు అవగాహన కల్పిస్తున్నాం. దీనిని తక్షణమే నిర్ధారించడంలో సహాయం చేస్తాం .తద్వారా ప్రతి వ్యక్తికి 3 సంవత్సరాల ఆరోగ్యకర జీవితాన్ని పునరుద్ధరించవచ్చు. అదేవిధంగా, ఇన్సులిన్ యాక్సెస్, టెస్ట్ స్ట్రిప్స్, మంచి స్వీయ నిర్వహణ,ఒక వ్యక్తికి 21.2 సంవత్సరాల ఆరోగ్యకర జీవితాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతాయి. మధుమేహానికి సంబంధించి పై సమస్యలను పరిష్కరించడానికి, పిల్లలు ,యువకులలో సకాలంలో, మెరుగైన మధు మేహ నిర్వహణ కోసం ప్రామాణిక సంరక్షణను రూపొందించడంలో సహాయపడే సామాజిక ప్రభావ కార్యక్రమాన్ని రూపొందించడానికి భారతదేశ ప్రముఖ జాతీయ సంస్థ ఆర్ఎస్ఎస్డిఐ సనోఫీ ఇండియా జనవరి 2021లో చేతులు కలిపాయి. పీపుల్ టు పీపుల్ హెల్త్ ఫౌండేషన్, ఈ సామాజిక ప్రభావ కార్యక్రమాన్ని అమలు చేసే భాగ స్వామిగా నియమించబడింది. డాక్టర్ రాకేశ్ సహాయ్ ఎండీ, డిఎన్బి ఎండీ ఎండోక్రినాలజీ ఎండోక్రినాలజిస్ట్ మాట్లాడుతూ, ప్రెసిడెంట్, రీసెర్చ్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఇన్ ఇండియా, భారతదేశంలో సుమారు 8.6 లక్షల మంది టీ1డి రోగులు ఉన్నారు. ఈ పరిస్థితితో జీవిస్తున్న పిల్లల అత్యవసర అవసరాలను మనం పట్టించుకోకుం డా ఉండలేం. ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఎడ్యుకేటర్స్ ను అవసరమైన సాధనాలు, జ్ఞానంతో సన్నద్ధం చేయడం ద్వారా, ఈ కార్యక్రమం పిల్లలు అభివృద్ధి చెందడానికి అవసరమైన విధంగా,సకాలంలో రోగ నిర్ధా రణ, తగిన మధుమేహ నిర్వహణకు వీలు కల్పిస్తుంది అన్నారు. డాక్టర్ సంజయ్ అగర్వాల్ డయాబెటాలజిస్ట్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమం కోసం, ఆర్ఎస్ఎస్డిఐ సనోఫీ ఇండియా తమ అనుభవాన్ని, నైపుణ్యాన్ని మిళితం చేసి అంత ర్జాతీయంగా అమల్లో ఉన్నసిఫార్సుల ప్రకారం భారతదేశం అంతటా చికిత్సకు యాక్సెస్ను అందించే సార్వత్రిక ప్రమాణిక సంరక్షణ (యూనివర్సల్ స్టాండర్డ్ ఆఫ్ కేర్)ను రూపొందిస్తున్నాయన్నారు.

# డాబర్ రెడ్ పేస్ట్ ఛాంపియన్స్ ఓరల్ హెల్త్తో ఉచిత దంత వైద్య శిబిరాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించే దిశగా, భారతదేశపు నంబర్ 1 ఆయుర్వేద టూత్ పేస్ట్ అయిన డాబర్ రెడ్ పేస్ట్, సాథీ కేర్స్ మరియు రిలయన్స్ ఇండియా లిమిటెడ్ తో చేతులు కలిపి హైదరాబాద్ లో ఎంపిక చేసిన రిలయన్స్ స్టోర్లలో ఉచిత దంత తనిఖీ శిబిరాలను నిర్వహించింది. జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ డయాగ్నోస్టిక్ డెంటిస్ట్రీలో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, కేవలం 14% మంది భారతీయులు మాత్రమే క్రమం తప్పకుండా దంతవైద్యుడిని సందర్శిస్తారని వెల్లడించిన ఆందోళనకరమైన వాస్తవానికి ప్రతిస్పందనగా ఈ చొరవ వచ్చింది. నాణ్యమైన దంత సంరక్షణను పొందడంలో చాలా మంది ఎదుర్కొంటున్న అడ్డంకులను అర్థం చేసుకుని, ఈ శిబిరాలు అనుభవజ్ఞులైన దంతవైద్యులతో ఉచిత సంప్రదింపులు తనిఖీలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అలా చేయడం ద్వారా, డాబర్ రెడ్ పేస్ట్ సమర్థవంతమైన నోటి సంరక్షణ పరిష్కారాలను అందించడమే కాకుండా, వారి దంత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి వ్యక్తులను శక్తివంతం చేయడానికి దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఆరోగ్యకరమైన, సమస్య లేని దంతాల కోసం ప్రతి భారతీయ ఇంటికి ఉత్తమమైన ఆయుర్వేదం ఆధునిక విజ్ఞానాన్ని తీసుకురావడానికి డాబర్ రెడ్ పేస్ట్ అంకితం చేయబడింది. ఉచిత దంత మదింపులను అందించడానికి సాథీ కేర్స్, రిలయన్స్ ఇండియా లిమిటెడ్తో భాగస్వామ్యం కావడం ఆ మిషన్ యొక్క సహజ పొడిగింపు" అని డాబర్ మార్కెటింగ్ - ఓరల్ కేర్ హెడ్ అగస్టస్ డేనియల్ అన్నారు. "కలిసి, మేము సంభావ్య నోటి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో ప్రజలకు సహాయపడగలము మరియు వారి శ్రేయస్సును చూసు కోవడానికి వారిని శక్తివంతం చేయగలము,నోటి ఆరోగ్యం పెరుగుతున్న ప్రజారోగ్య సవాలుగా ఉద్భవించింది, ముఖ్యంగా ప్రాప్యత మరియు స్థోమత సమస్యల కారణంగా. ఈ అడ్డంకులను గుర్తించిన సాథీ కేర్స్ అవసరమైన వారికి నేరుగా అవసరమైన దంత సంరక్షణను అందించడం ద్వారా అంతరాన్ని పూడ్చడానికి కట్టుబడి ఉంది. నోటి ఆరోగ్యం అనేది మొత్తం శ్రేయస్సులో కీలకమైన కానీ తరచుగా నిర్లక్ష్యం చేయబడిన అంశం. డాబర్ రెడ్ పేస్ట్ తో మా భాగస్వామ్యం నాణ్యమైన నోటి ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి మాకు అనుమతిస్తుంది, సంరక్షణ సమయంలో ముఖ్యమైన సేవలు వ్యక్తులకు చేరేలా చేస్తుంది" అని సాథీ కేర్స్ సహ వ్యవస్థాపకుడు విశాల్ గార్గ్ అన్నారు. ఈ చొరవ పట్ల మేము గర్విస్తున్నాము అందరికీ నోటి ఆరోగ్య ఫలితాలను మెరుగు పరచడానికి మా ప్రయత్నాలను విస్తరించడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.



# ఎమ్మెల్సీ కోదండరామ్కు గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ నేతల సన్మానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ కు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నాయకులు అభినందనలు తెలియజేశారు. బుధవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఆయనకు జరిగిన పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ను పూలబొకే, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, నాయకులు తన్నీరు శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, పులిపలుపుల ఆనందం, సీహెచ్ వీరారెడ్డి తదితరులు కూడా ప్రొఫెసర్ కోదండరాం ను సన్మానించారు.

# ప్రీతికరంగా ఉన్న మట్టి గణపతి

## ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేసినా మన్మథుడు హీరోహిన్ హన్ను



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్బీ మట్టి గణపతి ఎంతో ప్రీతికరంగా ఉందని మన్మథుడు హీరోహిన్ హన్సు పేర్కొన్నారు. శ్రీవాసవి యువజన సేవ సంఘం ఆద్వర్యం లో మట్టి గణపతి ని అందుకున్నారు. మట్టి గణపతి ని తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, అందరికి గణపతి తోడు వుంటాడని మన్మథుడు హీరోహిన్ హన్సు పేర్కొన్నారు. మట్టి గణపతి నీ అందుకొని వెంటనే తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసి ఆనందం వ్యక్తం చేసింది. కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, సూర్య రావు, కొండరావు(బుజ్జి), మహేష్, నవీన్, అనిల్, భరత్, యతి రాజు, దిలీప్, భగవస్, సూర్య, ప్రవీణ్, వంశీ, మణికంఠ, శ్రీనాథు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల రాజమలయ్య మర ణించారు. బుధవారం ఆయన సతీమణి కుమా రుడునీ కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



వినాయక చవితిని పురస్కరించుకుని జి.హెచ్.ఎం.సి ఆధ్వర్యంలో కాలుష్యాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ మట్టి వినాయకులను ఖైరతాబాద్ లైబ్రరీ సర్కిల్( బడా గణేష్ )వద్ద పంపిణీ చేసిన టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# హైదరాబాద్లో అబ్రహం ఠాకూర్ ఫ్లాగ్షిప్



### టైమ్లెస్ ఫ్యాషన్కి హెవెన్

హైదరాబాద్: మేజర్ న్యూస్: మాస్టర్స్ ఆఫ్ మినిమలిజం' అని ఆప్యాయంగా కీర్తించబడే ప్రఖ్యాత అబ్రహం %డ% ఠాకూర్ లేబుల్ వెనుక ఉన్న సృజనాత్మక ఆలోచనలు కలిగిన డేవిడ్ అబ్రహం మరియు రాకేష్ ఠాకోర్ హైదరాబాద్లో తమ ఫ్లాగ్షిప్ స్టోర్ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. 1093 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సిగ్నాలోని సిగ్నేచర్ టవర్ గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న హైదరాబాద్ - నిజాంల నగరం బ్రాండ్కు కొత్త ప్రారంభాన్ని సూచిస్తుంది. స్టోర్లో శరదృతువు/శీతాకాలం కోసం బ్రాండ్ యొక్క తాజా సేకరణ, ప్యారలల్ యూనివర్స్ ఉన్నాయి, ఇది సాంప్రదాయ క్రాఫ్ట్ను వినూత్న డిజైన్తో కలపడం ద్వారా ప్రత్యామ్నాయ వాస్తవాల అవకాశాలను పరిశీలిస్తుంది. మృదువైన పట్టులు, ముడతలు పడిన సీర్సక్కర్ మరియు ఫ్లూయిడ్ చందేరీ వంటి బట్టలు సమయ ప్రయాణ అనుభూతిని కలిగించే మూలాంశాలతో అలంకరించబడి ఉంటాయి. ఇప్పుడు ఆధునిక, సమకాలీన స్వరం ద్వారా వ్యక్తీకరించబడింది. " అబ్రహం %డ% ఠాకూర్, డేవిడ్ అబ్రహం %డ% రాకేష్ ఠాకోర్ రూపకర్తలు అంటున్నారు. క్లీన్, క్రాఫ్ట్-ఆధారిత మరియు సమకాలీన, స్టోర్ యొక్క సౌందర్యం బ్రాండ్ ఎల్లప్పుడూ ప్రసిద్ధి చెందిన వాటిలో చాలా వరకు ఉంటుంది. స్టూడియో ఆర్గానన్ వ్యవస్థాపకుడు, ప్రధాన వాస్తుశిల్పి సౌరభ్ దక్షిణి రూపొందించిన ఈ స్టోర్ శుద్ధి చేసిన అధునాతనతకు నిదర్శనం. డిజైన్ సౌందర్యం అబ్రహం %డ% ఠాకోర్ యొక్క ఐకానిక్ బ్లాక్ అండ్ వైట్ ప్యాలెట్ను ఆలింగనం చేస్తుంది, ఇది అద్భుతమైన ఇంకా మనోహరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. రేఖాగణిత లేఅవుట్లు మరియు గ్రిడ్ల క్రమశిక్షణతో కూడిన ఉపయోగం క్రమాన్ని మరియు నిర్మాణ నైపుణ్యాన్ని అందిస్తుంది, అయితే ఫ్లోరింగ్ ఆధునిక టెర్రాజో లేఅవుట్లతో రెట్రో సౌందర్యానికి నివాళులర్పిస్తుంది.

# మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

### సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహిందూ సంప్రదాయం ప్రకారం ప్రథమ పూజలు అందుకునే వినాయక చవితి మండ పాలు అందంగా ఆహ్లాదకరంగా ఉండడమే కాక మండపాలలో వినాయకుని దర్శనం చేసుకునే వారికి భక్తి భావం తొనిగిసలాడాలి. భక్తిని ప్రేరేపించే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు పెంటపాటి తెలిపారు. మండపాలు అలంకరణలో సహజత్వం కనిపించాలి, పర్యావరణానికి దోహదపడే విధంగా ఉండాలన్నారు. మట్టితో చేసిన వినాయకులను ప్రోత్సహించాలని, రసాయనాలతో చేసిన విగ్రహాలు అందంగా కనిపించినా పూజల అనంతరం వాటిని చెరువులు నాళాలలో నిమజ్జనం చేయడం వలన నీరంతా కలుషితమై నీటి రంగు మారడమే కాక తాగడానికి పనికి రావన్నారు. పైగా ఆయా చెరువులు నాళాలలో ఉండే చిన్నజీవులు తాగడానికి ఇబ్బంది పడతాయని ఆయన వివరించారు. పూజలు అందుకున్న మట్టి వినాయక విగ్రహాలను మన ఇంట్లోనే గంగాళంలో నిమజ్జనం చేసి ఆనీటిని మొక్కలలో మొక్కల కుండీలలో పోయాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకున్నవారం అవుతామని కృష్ణాదిశేషు పేర్కొన్నారు. నిమజ్జనం రోజున భక్తులకు వత్తిడి లేకుండా కార్యక్రమం నిర్వహించుకోవచ్చని, ఇటువంటి విషయాలు పిల్లలకు తెలియజేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యనిర్వాహకులపై ఉందని సంస్కార భారతి సభ్యులు అయిన పెంటపాటి కృష్ణాదిశేషు వివరించారు.

## సాంప్రదాయ వైద్యంలో ఔషధ అభివృద్ధి

### రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు



హైదరాబాద్,మేజర్ న్యూస్ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్, సిసిఆర్ఎఎస్,మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ గడ్డిఅన్నారం లో "సాంప్రదాయ వైద్యంలో ఔషధ అభివృద్ధి" అనే రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు వేడుక ముగిసింది. గత రెండు రోజులు గా జరుగుతున్న సాంప్రదాయ వైద్యంలో ఔషధ అభివృద్ధి" అనే రెండు రోజుల జాతీయ సదస్సు, న్యూఢిల్లీలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. శ్రీకాంత్ అధ్యక్షతన డాక్టర్ మధు దీక్షిత్, జే.సి బోస్ నేషనల్ ఫెలో విశిష్ట శాస్త్రవేత్త చైర్ (ఆయుష్ మంత్రిత్వ శాఖ) డాక్టర్ చంద్రకాంత్ కటియార్, ఆర్ డి హెల్త్కేర్ అడ్వైజర్ ఇమామి లిమిటెడ్ ఇతరుల సమక్షంలో బుధవారం ఘనంగా ముగిసింది. ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో 13మంది అతిథి వక్తలు మొత్తం 6 సాంకేతిక సెషన్ల కింద సాంప్రదాయ వైద్యవ్యవస్థ లలో కొత్త మందులను అభివృద్ధి చేయడంలో తాజా పురోగతి భవిష్యత్ దిశలపై దృష్టి సారించి వివిధ పరిశోధనా అంశాలను సమర్పించారు. అదే విధంగా, ఈ సమావేశంలో, వక్తలు నాణ్యమైన పరీక్ష మరియు ఔషధాలలో ఉపయోగించే ముడి పదార్థాల ప్రామాణీకరణ, సాంప్రదాయ తాజా ఔషధాల తయారీ ప్రక్రియ, ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు(ఎస్ఓపి) క్లిష్టమైన నియంత్రణ పాయింట్లు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించారు మాద్యములో పాల్గొన్నారు.ఈ సదస్సు ద్వారా సంస్థతో పాటు, ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ పరిధిలోని ఇతర సంస్థలకు చెందిన ఔషధ శాస్త్రానికి సంబందించిన నిపుణులు ,వృక్షశాస్త్రానికి సంబందిత నిపుణులు ఆయుర్వేద వైద్యులు,పరిశోధనా అధికారులు పాల్గొన్నారు. సంస్థ జీ. పీ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్-ఇన్-ఛార్జ్ జాతీయ సదస్సు విజయవంతంగా ముగించినందుకు అధికారులు, ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అఫ్జల్ బాయ్' కుటుంబానికి 'బీఆర్ఎస్' నేతల పరామర్శ



మౌలాలి, మేజర్ న్యూస్: అనారోగ్య కారణంతో గత రెండు రోజుల క్రితం కన్ను మూసిన మౌలాలికి చెందిన సీనియర్ నేత మహ్మద్ అఫ్జల్ ఖాదర్ కుటుం బాన్ని బుధవారం బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత , ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తో పాటు మౌలాలి, మల్కాజిగిరికి చెందిన నాయకులు, మృతుడి నివాసానికి వచ్చి, వారి కుటుంబ సభ్యులైన జబ్బార్ , ఎంఏ ఖుద్దూస్ లను పరమర్శించారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ... మౌలాలికి చెందిన సీనియర్ నాయకుడు అఫ్జల్ బాయ్ నిబద్ధత కలిగిన నాయకుడు అన్నారు. తామంతా కలిసి పని చేశామని ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అఫ్జల్ బాయ్ ఆకస్మిక మరణం తనను కలచి వేసిందన్నారు. ఆయన తమందరిని వీడి పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని 'అల్లా' ను ప్రార్థిస్తునని అన్నారు. అఫ్జల్ బాయ్ మరణ వార్త తెలిసినప్పటికీ, ఇటీవల తాను నగరంలో లేకపోవడంతో, ఆయన మృతదేహాన్ని తాను కడసారి దర్శించుకోలేక పోయానని శ్రీధర్ విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబా న్ని పరామర్శించి సంతాపం తెలియజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దామని,చెరువులు,సరస్సులు కలుషితం కాకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతూ ప్లాస్టర్ ఆఫ్ పారీస్,రసాయన విగ్రహాలతో చెరువులు కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి చెరువులను సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన,ఆటో ర్యాలీలద్వారా పర్యావరణ సందేశం ప్రదర్శన,ప్రింట్ ఏలక్ట్రానిక్ మీడియాద్వారా ప్రచార కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిద్వారా చేపట్టడం జరిగిందన్నారు. మట్టి గణపతిద్వారా పర్యావరణపై పాఠశాలలు,కళాశాలల్లో క్విజ్ కార్యక్రమం,చేతి వృత్తుల వారికి మట్టి విగ్రహాల శిక్షణ,ఆటోల వెనుక పోస్టర్ల ప్రదర్శన,బస్ స్టాప్‌లలో హోర్డింగ్స్ ప్రదర్శన,కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చెరువుల్లో మట్టి మెట్టలను తొలగించడానికి చెరువులో స్వచ్ఛత కాపాడడానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుంబిగించాలని,మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలివ పర్యావరణ ఇంజనీర్ పి. సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యనగర్ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని కూల్చివేసిన నాంపల్లి సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మెహిదీపట్నం బల్దియా సర్కిల్-12 పరిధిలోని మెహిదీపట్నంలోగల అయోధ్యనగర్ కాలనీలో కేవలం మూడు అంతస్థుల భవన నిర్మాణంకోసం టౌన్ ప్లానింగ్ అధికారులనుంచి అనుమతి తీసుకుని, అదనంగా మరో మూడు అంతస్తులు (6అంతస్తులు) భవనాన్ని నిర్మిస్తున్నట్లు స్థానికులనుంచి ఫిర్యాదు రావడంతో,బుధవారం బల్దియా సర్కిల్ -12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. కృష్ణామూర్తి,సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావులుకల్సి అదనంగా నిర్మించిన మూడు అంతస్థుల్లో నిర్మాణ పనులను కూల్చి వేశారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ పోలీసులు తగిన బందోబస్తును నిర్వహించారు. అనంతరం టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను చేపడితే,సహించేదిలేదని,భవన నిర్మాణదారులు తప్పనిసరిగ్గా టౌన్ ప్లానింగ్ విభాగంనుంచి అనుమతి తీసుకుని అదనపు అంతస్థుల నిర్మాణాన్ని చేపట్టాలని,ఆలా కాకుండ అక్రమంగా అంతస్తులు నిర్మిస్తే, కూల్చివేతలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కూల్చివేత పనిలో చైన్‌మెన్ మోహన్,నర్సింగ్‌లు పాల్గొన్నారు.

## జర్నలిస్టు 'రాయప్రోలు' కు ఆత్మీయ సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జర్నలిస్టు రాయప్రోలు వెంకటరమణకు రాగసప్తస్వరమ్‌సంస్థ త్యాగరాయగానసభలో ఆత్మీయంగా సత్కరించింది.ప్రత్యే ఆంధ్ర ఉద్యమంలో ఆయన నాడు పాల్గొన్నారు.నిజామాబాద్‌లో ఆర్టీసీలో ఉద్యోగిగా చేరారు. ఆర్టీసీలో పీఆర్వోగా, ఆర్టీసీ ఆసుపత్రి తార్నాకలోనూ సేవలు అందించారు. రేపల్లెలో చదువుకునే రోజుల్లోనే లిఖిత పత్రికను ఆయన మిత్రుడు ఆదిత్యప్రసాద్‌తో కలిసి నడిపారు.నార్లవెంకటేశ్వరరావు చే మెప్పు పొందారు.ఇందూరు వాణి,జన్మహక్కు, కేకలు, ప్రజాబలం,కృష్ణాపత్రిక,సిటిజన్ ఈవినింద్ ఆంగ్లపత్రిక, ప్రజాశక్తి(1991నుండి నేటివరకు,నవతెలంగాణ కూడా) -పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసారు. ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూనే సాంస్కృతిక విలేకరిగా పేరు తెచ్చుకున్నారు. నృత్యప్రియసంస్థ,శరత్ జ్యోత్స్నాకళాపీఠం, మాదల వీరభద్రరావు ట్రస్టు చే ఉత్తమ పాత్రికేయ పురస్కారాలను అందుకున్నారు.పలు కళాసంస్థలు రాయప్రోలును సత్కరించాయి. త్యాగరాయగానసభ ఆస్థాన విలేకరిగా పేరు తెచ్చుకుంటున్నారు.తన కుమారుడు ఫణిభార్గవ యాదిలో పలువురు ప్రతిభాంతులైన విద్యార్థులను, కళాసేవకులను ఆయన ప్రతిసంవత్సరం సత్కరిస్తున్నారు. రాగసప్తస్వరం త్యాగరాయగానసభలో రాయప్రోలును ఆయన చేస్తున్న సేవలను కీర్తిస్తూ సత్కరించింది. తనకు జరిగిన ఈ సత్కారాల పట్ల రాయప్రోలు హర్ష ం వ్యక్తం చేసారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాలనీలలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తద్వారా కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని శాతవాహననగర్ కాలనీలో ప్రారంభమైన సిసి రోడ్డు పనులను ఎఈ నరేందర్‌తో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో లెవల్స్ సరి చేసుకుంటూ నిర్మాణం చేపట్టాలని వేసిన రోడ్డు కొన్నాళ్ల పాటు ప్రజలకు వినియోగంలో ఉండే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నందిరాజు లక్ష్మినారాయణ, కాలనీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వరుణ్ సాయి, కృష్ణ, పాపారావు పాల్గొన్నారు.

## వనస్థలిపురం కాలనీలలో పర్యటించిన డి.సి సేవ ఇస్లావత్, కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆహ్వానం మేరకు జిహెచ్‌ఎంసి ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సేవ ఇస్లావత్ బుధవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో ఉన్న సమస్యలను డిసి స్వయంగా కార్పోరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. కాలనీలకు వచ్చిన డిసిని కాలనీల వాసులు శాలువాలతో సత్కరించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి శ్రద్దలతో పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కాలనీల వాసులకు సూచించారు. పర్యావరణ మట్టి గణపతులను కాలనీ వాసులకు పంపిణీ చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన నిశాంత్ కుమార్

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: తెలంగాణ మోడల్ స్కూల్ - జూనియర్ కాలేజీ రేగోడ్ లో పిజిటి బాటనీగా విధులు నిర్వహిస్తోన్న జి.నిశాంత్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారని రేగోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జయప్రకాష్ బుధవారం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిశాంత్ కుమార్ ప్రతి సంవత్సరం పదో తరగతి, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించడంతోపాటు, స్వచ్ఛందంగా నీట్, ఎం సెట్, జెఈఈ వంటి పోటీ పరీక్షలు, ఎన్.ఎం.ఎం.ఎస్ వంటి స్కాలర్షిప్ టెస్టులకు విద్యార్థులను సిద్ధంచేస్తున్నారు. సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ నిర్వహణలో ఎప్పుడూ ముందుంటారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇంచార్జ్ గా ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్నారని. విద్యార్థులకు నిత్యం తరగతులు నిర్వహిస్తూ వారితో కోడింగ్ రాయించడం, రోబోటిక్స్ ఫెస్టివల్స్ నిర్వహించడంలో కీలకపాత్రపోషిస్తున్నారని. ఈ ఏడాదిలో వరుసగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, జూలై నెలల్లో జాతీయస్థాయిలో 'బెస్ట్ ఏటిఎల్ స్కూల్"గా రేగోడ్ మోడల్ స్కూల్ ఎంపిక కావడం



వెనుక నిశాంత్ కుమార్ కృషి ఎంతో ఉందని.గత పదకొండేళ్ళుగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతోన్న జి.నిశాంత్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ జయప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై నివేదిక అందజేయాలి

### జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :జిల్లా పరిధిలోని కోహెడ మండల కేంద్రంలో అధిక వర్గాలతో ప్రభావితమైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బదుగుల చెరువు పూర్తిగా నిండి ఓవర్ ఫ్లోగ వస్తున్న వాటర్ నాలా ద్వారా ప్రవహిస్తూ కోహెడ గ్రామంలోని కొన్ని ప్రాంతాలలో ఇండ్లలోకి ప్రవహించడంతో ఇండ్లు దెబ్బతిన్నాయనీ అన్నారు. డ్రైనేజ్ కూడా దెబ్బతిని ఇండ్లలోకి నీరు వచ్చిందన్నారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన ఇండ్ల వివరాలను త్వరగా అందించాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలోని ఇండ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో నిలిచిన నీటిని జెసిబి ద్వారా కాలువ తీసి నాలాలోకి మళ్లించాలని తెలిపారు. గ్రామంలో ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్లపదలను తొలగించి శుభ్రంగా చేయాలనీ, వ్యాధులు ప్రబలకుండా సానిటేషన్ పగడ్బందీగా నిర్వహించి ఫాగింగ్, నిలువ నీళ్లలో ఆయిల్ బాల్స్ వేయాలని, నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లతో గ్రామంలో అతి వర్షాలతో చెడిపోయిన డ్రైనేజీ ని పరిశీలించి దానిని వెడల్పు చేయడంలోతు చేయడం మరియు పూడికను తొలగించేందుకు ప్రతిపాదనలు పంపాలని తాసిల్దార్ సురేఖ, ఎంపీఓ శోభ లను ఆదేశించారు. వీధి కుక్కలను పట్టించి సిద్దిపేటలో ఉన్న ఎనిమల్స్ బర్త్ కంట్రోల్ సెంటర్లో ఆపరేషన్ చేయించి వదిలి పెట్టాలని గ్రామపంచాయతీ అధికారుల కు చెప్పారు. బదుగుల చెరువు





నుండి తీగలకుంటపల్లి చెరువు వరకు నాలాను పూర్తిగా నిర్మించుటకు, ఇప్పటికీ ఉన్న వాల్ కు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచడం మరియు లోతు పెంచి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, ఏసీపి సతీష్ తదితరులు ఉన్నారు.

# లీ ఫార్మా పరిశ్రమ పై చర్యలకు గ్రామస్తుల వినతి

### యదేచ్ఛగా రసాయన వ్యర్థ జలాలు విడుదల

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని లీ ఫార్మా పరిశ్రమ యదేచ్ఛగా రసాయన వ్యర్థ జలాలను వర్షంతో పాటుగా బహిరంగ ప్రదేశాల్లోకి వదులుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.పరిశ్రమ తీరుపై పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు పరిశ్రమ వ్యవహారంపై విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకొని పారిశ్రామికవాడ ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.



# అంగన్వాడి 9వ సెంటర్లో ప్రతిజ్ఞ

రామయంపేట మేజర్ న్యూస్ రామాయంపేట పట్టణం లో బుధవారం నాడు ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ తొమ్మిదవ సెంటర్లో లో సూపర్ వైజర్ సృజన ఆధ్వర్యంలో విహెచ్ఎస్ ఎన్ డి కార్యక్రమం ను నిర్వహించి పోషణ మాసం సందర్బంగా గర్భిణీ స్త్రీలు మరియు తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ భాగ్య లక్ష్మి మరియు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.



# తెలంగాణ భూ పోరాటాల చరిత్ర

- భూ పరిష్కారాలకు గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి.
- ప్రతి విద్యార్థికి, జబ్బు పడ్డ వ్యక్తికి నాణ్యమైన ఉచిత విద్య వైద్యమే ప్రభుత్వ ధ్యేయం.
- అక్షయ పాత్ర అదనపు వంట గదిని మెదక్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే
- మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి లో 30 రోజుల్లో సిటీ స్కాన్ సెంటర్, అదనపు బెడ్స్ ఏర్పాటు
- జిల్లా వ్యాప్తంగా ట్రామ,డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు చేయాలి నూతనంగా ఏర్పడిన మండలాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి
- పారిశ్రామికవేత్తలు విద్యాభివృద్ధికి నిధులు కేటాయించాలి. సీజనల్ వ్యాధుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.
- మెదక్ మెడికల్ కాలేజీకి అభ్యర్థించాము.పరిశీలన లో ఉంది.
- ప్రైవేట్ దావఖనాలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.
- మెదక్ జిల్లా ను ప్రగతి పథంలో ముందు వరుసలో వుంచాలి.
- మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ.




మెదక్ మెదక్ న్యూస్ ప్రతినిధి బీ స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం విద్య,ఆరోగ్య,పంచాయతీ,మున్సిపల్,వ్యవసాయ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్ ,అభయ హస్తం, ఆర్టీసీ శాఖలపై జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలి మాట్లాడుతూ తెలంగాణ అంటే భూ పోరాటాల చరిత్ర అని, భూ పరిష్కారాలకు గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యల పరిష్కరించాలన్నారు.

మెదక్ జిల్లా అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపాలని, అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నారు. రాష్ట్రంలోఉన్న విద్యాలయాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలన్నారు.రాష్ట్రంలో జబ్బు పడ్డ ప్రతివారికి ఉచిత నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.అక్షయపాత్ర అదనపు వంటగదిని మెదక్ లో ఏర్పాటు చేసుకోవడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.మెదక్ ప్రభుత్వ దవఖానలో 30 రోజుల్లో సిటీస్కాన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ట్రామా ,డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పాలన్నారు.జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు విద్యను ప్రోత్సహించడానికి నిధులు కేటాయించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రోగుల సమాచారం రికార్డ్ చేయాలని, ధరలు సూచిని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో నూతన మెడికల్ కళాశాలకు అభ్యర్థించామని.. అది పరిశీలనలో ఉందన్నారు.వ్యవసాయం లాభసాడి చేయాలని, జిల్లాలో అర్హత గల రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందన్నారు.నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు.పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాలను పూర్తిచేయాలన్నారు.మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ హాస్పిటల్ ను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు లేకుండా చూడాలని, నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులను ప్రవేట్ హాస్పిటల్ పంపించే ప్రయత్నాలు చేయవద్దన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూలి ప్రభుత్వ విద్య సౌకర్యాలు కల్పించాలని, పాఠశాలల విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించి విద్యార్థులకు విద్యను ప్రోత్సహించాలన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ కొనసాగాలని, పెండింగ్ భవనాలు రోడ్లు పూర్తి చేయాలన్నారు. రుణమాఫీపై స్పష్టమైన విధానాన్ని రైతులకు వివరించాలన్నారు.ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రిగారు ,శాసనసభ్యులు, అధికారులు ఇచ్చిన సూచనలు తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపారు.అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లులి మాట్లాడుతూ జిల్లాలో ధరణి పెండింగ్ కేసుల పరిష్కారం దిశగా రోజువారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.